
రాజరాజేశ్వరిదేవి ఆలయంలో కలశ స్థాపన చేస్తున్న దృశ్యం


కోదండరామపురంలో గాయత్రిగా మహాలక్ష్మీదేవి


నరసింహకొండలో విశేషాలంకారంలో ఆదిలక్ష్మీదేవి


బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో బాలాత్రిపురసుందరి అలంకారం


మహాత్మాగాంధీనగర్‌లోని శ్రీవైభవలక్ష్మి ఆలయంలో..


నవాబుపేటలోని శ్రీకృష్ణధర్మరాజస్వామి ఆలయంలో బాలాత్రిపురసుందరి అలంకారం

జగన్మాత.. నమోస్తుతే

- వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆరంభం
- విశేషాలంకారాల్లో దర్శనమిచ్చిన శక్తి స్వరూపిణి


సుజాతమ్మకాలనీలోని శ్రీఅష్టలక్ష్మి మందిరంలో గౌరీదేవి అలంకారం


కన్యకాపరమేశ్వరి ఆలయంలో కోలాట ప్రదర్శన

నెల్లూరు(బృందావనం): నగరంలోని అమ్మవారి ఆలయాల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ఆరంభమయ్యాయి. తొలిరోజు కలశస్థాపన చేసి జగన్మాతకు విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. శక్తిస్వరూపిణి విశేషాలంకారాల్లో భక్తులు దర్శనమిచ్చింది.

చండీగా రాజరాజేశ్వరీదేవి

నగరంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారు చండీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. తొలుత కలశస్థాపన, విశేషాభిషేకాలు, పూజ లు, సంపుటీకరణ చండీహోమం నిర్వహించారు. అలాగే మీనాక్షి సుందరేశ్వరస్వామి ఆలయంలో పుష్పాలంకరణ, లలితాకుంకుమార్చన నిర్వహించారు.

రాజరాజేశ్వరిగా ఇరుకళల పరమేశ్వరి

నగరంలోని ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు శ్రీరాజరాజేశ్వరి అలంకారంలో దర్శనమిచ్చారు. తొలుత కలశస్థాపన, అభిషేకం, పూలంగిసేవ, పల్లకిసేవ జరిపారు.

శ్రీభవానీగా కన్యకాపరమేశ్వరి

స్టోన్‌హౌస్‌పేటలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో రాత్రి అమ్మవారు శ్రీభవానీగా దర్శనమిచ్చారు. మూలవర్లు కుబేర కుంకుమ అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. ఉదయం సంప్రదాయంగా రంగనాయకులపేటలోని శ్రీదేవి, భూదేవి సమేత తల్పగిరి రంగనాథ స్వామి ఆలయం నుంచి పవిత్ర పినాకినినది జలాలను కలశాల్లో ఊరేగింపుగా దేవస్థానానికి తీసుకొచ్చారు.


రాజరాజేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

- సుజాతమ్మకాలనీలోని అష్టలక్ష్మి మందిరంలో అమ్మవారు గౌరీదేవి అలంకారంలో దర్శనమిచ్చింది. మందిరం ప్రాంగణంలోని శ్రీస్వర్ణమహాలక్ష్మి, ఉమాదేవి అమ్మవారు విశేషాలంకారాల్లో దర్శనమిచ్చారు. కళా దీప్తి డ్యాన్స్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో భరతనాట్య ప్రదర్శన నిర్వహించారు.
- విరాట్‌నగర్‌లోని విశ్వకర్మ భగవాన్ గాయత్రిదేవి, గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో అమ్మవారు తొలి రోజు శ్రీదుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చింది.
- బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో అమ్మవారు బాలత్రిపురసుందరి అలంకారంలో దర్శనమిచ్చింది. అష్టలక్ష్మి వైభవాన్ని కనులపండువగా నిర్వహించారు.
- వేదాయపాళెం అయ్యప్పస్వామి దేవస్థానం ప్రాంగణంలోని శ్రీగురువాయూర్ మహావిష్ణు ఆలయంలో అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చింది.
- నవాబుపేటలోని శ్రీమత్‌ద్రౌపదీదేవి సమేత శ్రీకృష్ణధర్మరాజస్వామి దేవస్థానంలో అమ్మవారు బాలత్రిపురసుందరి అలంకారంలో దర్శనమిచ్చింది. తొలుత కలశ స్థాపన చేశారు.
- వేదాయపాళెం, మహాత్మాగాంధీనగర్‌లోని శ్రీకృష్ణ మందిరంలోని శ్రీవైభవలక్ష్మి ఆలయంలో అమ్మవారు వైభవలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చింది.
- మూలాపేటలోని శ్రీమత్ ద్రౌపతీదేవి సమేత శ్రీకృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు కలశస్థాపన చేశారు.
- మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు భవానీ అలంకారంలో అభయమిచ్చింది.
- నగరంలోని పదో డివిజన్ కోదండరామపురంలోని శ్రీమహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు గాయత్రిదేవిగా భక్తులను అనుగ్రహించింది.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు ఉదయం అంకురార్పణ చేశారు. సాయంత్రం స్వామివారు శ్రీలక్ష్మీనారాయణుని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి శ్రీ గురుకృపా కళాక్షేత్రం విద్యార్థులు జానపద నృత్యాలను ప్రదర్శించారు.

- నగరంలోని 53వ డివిజన్ గాంధీగిరిజన కాలనీలోని శ్రీమహాలక్ష్మి ఆలయంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటరమణ ఆధ్వర్యంలో తొలిరోజు పెన్నానది నుంచి జలాలను కలశాల్లో ఊరేగింపుగా తీసుకొచ్చి కలశస్థాపన చేశారు.

నరసింహకొండపై విశేష పూజలు

నెల్లూరు రూరల్: రూరల్ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నరసింహకొండపై ఉన్న శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఆరంభమయ్యాయి. ఆదిలక్ష్మీదేవి సన్నిధిలోని విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. అమ్మవారు విశేషాలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ఈఓ గిరికృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అమ్మవారి దయతో అందరూ బాగుండాలి

- నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్



నెల్లూరు(బృందావనం): నగరంలోని పదో డివిజన్ కోదండరామపురంలోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాల ఆరంభంలో భాగంగా ఆదివారం నిర్వహించిన కలశ స్థాపన కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తొలుత ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ చైర్మన్ పత్తి నరసింహం ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొనడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఎమ్మె ల్యే వెంట పదో డివిజన్ కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్‌కుమార్ ఉన్నారు.


మూలస్థానేశ్వరాలయంలో భవాని అలంకారంలో భువనేశ్వరి అమ్మవారు


వేదాయపాళెంలోని గురువాయూర్ మహావిష్ణు మందిరంలో ఆదిలక్ష్మి అలంకారం


వెంకటేశ్వరపురంలో లక్ష్మీనారాయణుడిగా శ్రీవారు


పినాకిని నది జల కలశాలతో ఊరేగింపుగా వస్తున్న ముక్కాల దంపతులు

వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి సముచిత స్థానం


పార్టీలో చేరిన వడ్డెరులతో ఎంపీ ఆదాల


పార్టీలో చేరిన 20వ డివిజన్‌వాసులతో ఎంపీ ఆదాల

- ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: వైఎస్సార్‌సీపీలో చేరిన ప్రతిఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఎంపీ, వైఎస్సార్‌సీపీ రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రూరల్ పరిధిలోని ఇందిరమ్మకాలనీ, చలపతినగర్, బీవీనగర్, రామకోటయ్యనగర్, జ్యోతినగర్‌కు చెందిన 100 మంది వడ్డెర సామాజిక వర్గీయులు ఏపీ వడ్డెర సంఘ మాజీ ఉపాధ్యక్షుడు బండి వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీ ఆదాల సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. నగరంలోని తన నివాసంలో ఎంపీ ఆదాల పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయాలన్నారు.

20వ డివిజన్‌కు చెందిన..

20వ డివిజన్ కావేరినగర్‌కు చెందిన 60 కుటుంబాల వారు ఎంపీ ఆదాల నివాసంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎంపీ ఆదాల పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. విజయ డైయిరీ చైర్మన్ రంగారెడ్డి, స్థానిక డివిజన్ ఇన్‌చార్జి రావు శ్రీనివాసరావు, రూరల్ మండలాధ్యక్షుడు రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనిల్‌కు ధన్యవాదాలు



నెల్లూరు(బృందావనం): నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్‌ను ఇస్కాన్‌సిటీలోని ఆయన నివాసంలో ముస్లిం స్వర్ణకార సంఘ రాష్ట్రాధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్‌ఖాదరి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి నగరంలో స్వర్ణకారుల దుకాణ సముదాయానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ప్రకటించడంపై స్థానిక స్వర్ణకారులతో కలిసి జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శనహోమం



నెల్లూరు రూరల్: కొత్తూరు, గ్రామికనగర్‌లోని శ్రీభవాన్ వెంకయ్యస్వామి మందిరంలో జరుగుతున్న ఆరాధనోత్సవాల్లో భాగంగా ఆదివారం సుదర్శన హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వెంకయ్యస్వామికి విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఎం నీరదమ్మ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

ఉచితంగా మందుల పంపిణీ

నెల్లూరు(బృందావనం): బాలాజీనగర్‌లోని వికాస్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో పేదలకు ఆదివారం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వికాస్‌ప్రజాహిత సేవా సమితి ఆధ్వర్యంలో వికాస్‌ఆరోగ్య దీపిక పథకం క్రింద 21వ విడత రూ.50వేల విలువైన మందులను పంపిణీ చేసినట్లు వికాస్ ప్రజాహిత సేవా సమితి అధ్యక్షుడు, 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తంప్రతాప్‌రెడ్డి తెలిపారు.

మధుమేహ వ్యాధిపై అవగాహన



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధిపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు బైనముడి మనోహర్ మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఆయనకు నివాళులర్పించారు. ఫ్రెండ్స్‌వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబునాయుడు, కార్యదర్శి రామమోహన్‌రెడ్డి, కోశాధికారి షేక్ నజీర్‌అహ్మద్, నలుబోలు బలరామయ్యనాయుడు పాల్గొన్నారు.

సన్మానం

నెల్లూరు(బృందావనం): ఇనమడుగు పీహెచ్‌సీలో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఏడీఎంహెచ్‌ఓగా ఉద్యోగోన్నతి పొంది వైఎస్సార్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న రవిబాబును వీఆర్సీ సెంటర్‌లోని డౌనీహాల్‌లో ఆదివారం సత్కరించారు. సంఘ కాపరి శ్యామ్‌సన్‌కుమార్ ఆశీర్వదించారు. సంఘ కార్యదర్శి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

బెదిరింపులకు భయపడం

నెల్లూరు(పొగతోట): ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో బయటి వ్యక్తుల బెదిరింపులకు భయపడేది లేదని, తహసీల్దార్‌కు జిల్లా యంత్రాంగం, ఏపీఆర్‌ఎస్‌ఏ అండగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి పెంచలరెడ్డి తెలిపారు. ఆదివారం నెల్లూరులోని ఏపీఆర్‌ఎస్‌ఏ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్‌ఆర్‌పురంలో ఓ వ్యక్తి న్యాయవ్యవస్థను తప్పుదారి పట్టించి కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. సర్వే నంబర్ 1లోని 431.29 ఎకరాలు మేత పొరంబోకు భూముల విషయంలో అక్రమ రిజిస్ట్రేషన్స్ జరిగాయని, పూర్తిస్థాయిలో విచారించి రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో పాటు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆ ఆదేశాలు అమలు చేసిన ఎస్‌ఆర్‌పురం తహసీల్దార్‌పై పోలీసు, కోర్టు కేసులు బనాయించడం జరిగిందన్నారు. నిజాయతీగా పనిచేస్తున్న తహసీల్దార్‌కు ఏపీఆర్‌ఎస్‌ఏ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డానియల్ పీటర్, మురళి, లక్ష్మి, సతీష్, నాగరాజు, గోపీకృష్ణ, బాలకోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'లింక్ అవుట్ ఆఫ్ మై పెన్' పుస్తకావిష్కరణ



నెల్లూరు సిటీ: నగరంలోని నెల్లూరు హాస్పిటల్‌లో 12 ఏళ్ల సాయి హర్షిత రచించిన 50 కవితల 'లింక్ అవుట్ ఆఫ్ మై పెన్' పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. చిన్నారి నాయనమ్మ మోపూరు పెంచల లక్ష్మి ప్రథమ కృతిని స్వీకరించారు. చిన్నారి కుటుంబ సభ్యుడు, ప్రముఖ కవి మోపూర్ పెంచల నరసింహం, ప్రము కార్టూనిస్ట్ రామ్ శేషు, చిన్నారి తండ్రి మోపూరు శ్రీనివాసులు, ఇంద్రగంటి మధుసూదన్‌రావు, తోట సులోచన, తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ కమిషనర్

నెల్లూరు(బారకాసు): నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. నగర ప్రజలు 0861–2355678 నంబర్‌ను సంప్రదించి తమ సమస్యలను తెలియజేయాలని కోరారు. స్పందన కార్యక్రమంలో అర్జీలను సమర్పించాలని సూచించారు.